20 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

- ఏడు నెలల్లో రెండుసార్లు ట్రాన్స్‌ఫర్లు

హైదరాబాద్, జూన్ 15(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మరోసారి బదిలీల ప్రహసనం మొదలయ్యింది. ఒక అధికారి జిల్లాకు వచ్చి కుదురుకోవడమే ఆలస్యం.. బదిలీ అవుతున్నారన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో తాజాగా మరోసారి స్థానచలనం కల్పించడం గమనార్హం. 20జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమిస్తూ శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలో ఏర్పడ్డ తర్వాత చేసిన బదిలీలు ప్రహసనంగా మారుతున్నాయనడానికి తాజాగా శనివారం చేసిన బదిలీలు కూడా ఉదాహరణగా నిలుస్తున్నాయి. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా ఉన్న దాసరి హరిచందన మరోమారు బదిలీ అయ్యారు. ఆమెకు ప్రస్తుతం ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. అంతకు ముందు ఆమె కొన్ని నెలల పాటు ఆయూష్ శాఖ, ప్రజావాణి ఇన్‌ఛార్జిగా, కొంతకాలం వెయిటింగ్‌లో, అంతకు ముందు జీహెచ్ఎంసీలో జోనల్ కమిషనర్‌గా, నారాయణపేట కలెక్టర్‌గా పనిచేశారు. గడిచిన మూడేళ్ల లోనే ఆమె ఇన్ని చోట్లకు బదిలీ అయ్యారు. రెండేళ్ల క్రితం భువనగిరి కలెక్టర్‌గా ఉన్న పమేలా సత్పతిని కూడా గత ఎనిమిది నెలల్లోనే మూడుసార్లు ట్రాన్స్‌ఫర్ చేశారు. పురపాలక శాఖ డైరెక్టర్‌గా ఉన్న ఆమెను ఏడు నెలల క్రితం కరీంనగర్ కలెక్టర్‌గా వేశారు. ఇప్పుడు అక్కడి నుంచి వెకెన్సీలో పెట్టారు. కరీంనగర్‌లో ఆమె ఏడు నెలలు మాత్రమే పనిచేశారు.

పోస్టింగ్‌లు లేకుండానే కొంతమంది...

తాజా బదిలీల్లో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, నాగర్ కర్నూల్ కలెక్టర్ ఉదయ్ కుమార్, భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా, నల్గొండ కలెక్టర్ హరిచందన, సూర్యాపేట కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి పోస్టింగ్ ఇవ్వలేదు. కొత్తగూడెం కలెక్టర్ ప్రియాంక ఆలకు పోస్టింగ్ ఇవ్వలేదు.

ఐపీఎస్‌ల బదిలీల వివరాలు....

పేరు	ప్రస్తుత స్థానం	కలెక్టర్‌గా బదిలీ
ముజామ్మిల్ ఖాన్	పెద్దపల్లి	ఖమ్మం
బదావత్ సంతోష్	మంచిర్యాల	నాగర్‌కర్నూల్
సందీప్‌కుమార్ ఝా	జేఎండీ,ట్రాన్స్‌కో	రాజన్న సిరిసిల్ల
అనురాగ్ జయంతి	రాజన్న సిరిసిల	కరీంనగర్
ఆశిష్ సంగ్వాన్	నిర్మల్	కామారెడ్డి
జితేష్ వీ.పాటిల్	కామారెడ్డి	భద్రాద్రి కొత్తగూడెం
రాహుల్ శర్మ	వికారాబాద్ అదనపు కలెక్టర్	జయశంకర్ భూపాలపల్లి
సిక్తా పట్నాయక్	హన్మకొండ	నారాయణపేట
కోయా శ్రీహర్ష	నారాయణపేట	పెద్దపల్లి
పీ. ప్రావీణ్య	వరంగల్	హన్మకొండ
బుదుమజ్జి సత్యప్రసాద్	ఖమ్మం అదనపు కలెక్టర్	జగిత్యాల
బీ. విజయేంద్ర	టీఆర్‌అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శి	మహబూబ్‌నగర్
కుమార్ దీపక్	నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్	మంచిర్యాల
ప్రతీక్ జైన్	ఐటీడీఏ భద్రాచలం పీవో	వికారాబాద్
నారాయణరెడ్డి	వికారాబాద్	నల్గొండ
ఆదర్శ్ సురభి	ఖమ్మం మున్సిపల్ కమిషనర్	వనపర్తి
తేజస్ నందలాల్ పవార్	వనపర్తి	సూర్యాపేట
ఎం. సత్యశారదాదేవి	వ్యవసాయశాఖ జేఎస్	వరంగల్
టీఎస్ దివాకర	జగిత్యాల అదనపు కలెక్టర్	ములుగు
అభిలాష అభినవ్	జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్	నిర్మల్

ఎనిమిదేండ్ల చిన్నారిని కడతేర్చిన తల్లి

పటాన్‌చెరు, జూన్ 15 : ఎనిమిదేండ్ల చిన్నారిని కన్నతల్లి హత్య చేసింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో శనివారం వెలుగుచూసింది. పాత రామచంద్రాపురం వాసి కర్రె విష్ణువర్ధన్ (8) తండ్రి కుమార్ మృతి చెందడంతో తల్లి కర్రె స్వాతి (30) వద్ద పెరుగుతున్నాడు. స్వాతి ఏపీలోని ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన ఆటోడ్రైవర్ అనిల్‌ను రెండో పెండ్లి చేసుకున్నది. ఈనెల 10న అన్నం తినే సమయంలో విష్ణువర్ధన్ అల్లరి చేయడంతో ఆగ్రహంతో బాలుడి గొంతు నులిమి చంపింది. అనిల్, స్వాతి కలిసి అర్ధరాత్రి ముత్తంగి ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద సర్వీస్ రోడ్డు పొదల్లో విష్ణువర్ధన్ మృతదేహాన్ని పారవేశారు. దర్యాప్తులో తానే హత్య చేశానని స్వాతి అంగీకరించింది. దీంతో పోలీసులు స్వాతి, అనిల్‌ను అరెస్టు చేశారు.

భూమి కోసం ప్రాణం తీశారు

ఎల్లారెడ్డి, జూన్ 15 : భూమిని దున్నుకున్న పాపానికి భార్య.. తన కుమారుడు, తండ్రితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసిన ఘటన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సాతెల్లిలో శనివారం చోటుచేసుకున్నది. సాతెల్లికి చెందిన కుర్మ దుర్గయ్య (35)కు, అదే గ్రామానికి చెందిన లక్ష్మితో కొన్నేండ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు. దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ పెట్టారు. చాలా రోజులుగా దంపతులు వేరుగా ఉంటున్నారు. పెద్దల సూచన మేరకు ఉన్న నాలుగు ఎకరాల భూమిలోంచి ఎకరం కుమారుడికి ఇవ్వాలని చెప్పగా, దుర్గయ్య అంగీకరించాడు. ఉన్న నాలుగు ఎకరాలను భార్య ఆధీనంలోకి తీసుకుని సాగు చేసుకుంటున్నది. దుర్గయ్య మూడు రోజుల క్రితం పొలం వద్దకు వెళ్లి అందులో ఎకరం భూమిని దున్నుకున్నాడు. శనివారం ఉదయం మరోమారు పొలం వద్దకు వెళ్లగా, భార్య లక్ష్మి, తన కొడుకు, మామ సాయిలు కలిసి చితకబాది ఇంట్లో పడేసి వెళ్లిపోయారు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది వచ్చి దుర్గయ్యను దవాఖానకు తరలించారు. కామారెడ్డి వెళ్లేలోపే పరిస్థితి విషమించి మృతి చెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మైనర్‌ను లోబర్చుకున్న మహిళకు రిమాండ్

సిద్దిపేట టౌన్, జూన్ 15: మైనర్‌ను లోబరుచుకుని ఉడాయించిన ఘటనలో పోలీసులు నిందితురాలిని అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. సిద్దపేటలోని హనుమాన్‌నగర్‌లో గోవిందారం మహేశ్ ఇంట్లో సోలంకి రాధ-విజయ్ దంపతులు మూడేండ్లుగా అద్దెకు ఉంటున్నారు. ఈ క్రమంలో ఇంటి యజమాని కొడుకు (మైనర్)తో రాధ పరిచయం పెంచుకుంది. బాలుడికి మాయమాటలు చెప్పి లోబరుచుకుని శారీరకంగా దగ్గరైంది. బాలుడితో చెన్నైకి చెక్కేసింది. అక్కడ ఓ రూమ్ కిరాయికి తీసుకుని బాలుడితో ఎంజాయ్ చేసింది. ఈ నెల 6న రాధ బాలుడిని వదిలేయగా ఇంటికి చేరుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నిజం బయటపడింది.

కన్నారం స్కూల్ ఏ జిల్లాలో ఉంది?

సిద్దిపేటలోనా? హనుమకొండలోనా? • గందరగోళంలో ఉపాధ్యాయులు

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో అనేక చిత్రాలు వెలుగుచూస్తున్నాయి. జిల్లాల సరిహద్దుల్లోని గ్రామాల పాఠశాలలను ఒకసారి ఒక జిల్లాలో మరోసారి ఇంకో జిల్లాలో చూపుతుండటం గందరగోళానికి దారితీస్తున్నది. దానికి భీమదేవరపల్లి మండలంలో ఉన్న కన్నారం గ్రామమే ఉదాహరణ. ఈ గ్రామం హనుమకొండ, సిద్దిపేట జిల్లాల సరిహద్దులో ఉన్నది. జిల్లాల విభజన సమయంలో ఈ గ్రామాన్ని హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోకి మార్చారు. 2023 సెప్టెంబర్‌లో ప్రధానోపాధ్యాయుల బదిలీలు జరిగినప్పుడు ఈ గ్రామాన్ని హనుమకొండ జిల్లాలో చూపించారు. తీరా బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో చేరేందుకు వెళ్తే సిద్దిపేట జిల్లా అని తెలిసి వెనక్కి రావాల్సి వచ్చింది. ఆయనకు హనుమకొండ జిల్లాలో ఏ పాఠశాలనైనా కోరుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరినా ఫలితం లేకుండా పోయింది. అనంతరం మల్టీ జోన్-1లో స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు ప్రారంభమైనప్పుడు ఇదే కన్నారం గ్రామాన్ని సిద్దిపేట జిల్లాగా చూపించారు. అంతేగాకుండా అక్కడున్న స్కూల్ అసిస్టెంట్లకు అదనంగా 10 పాయింట్లు కేటాయించి రిలీవ్ చేశారు. వారిస్థానంలో సిద్దిపేట నుంచి మరో ఆరుగురు స్కూల్ అసిస్టెంట్లు విధుల్లో చేరారు. తాజాగా మళ్లీ ఇదే పాఠశాలలోని పోస్టులను హనుమకొండ జిల్లాలో ఖాళీగా చూపుతున్నారు. ఈ పాఠశాలలో సిద్దిపేట జిల్లాకు చెందిన టీచర్లు పనిచేస్తుండగా, ఇప్పుడు హనుమకొండ జిల్లా అని చూపించడం గందోరగోళానికి తావిస్తున్నది. అధికారులు ఈ గందరగోళానికి తెరదించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఇదే విషయంపై సిద్దిపేట జిల్లా డీఈవోను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన ఫోన్లో అందుబాటులోకి రాలేదు.

త్వరలో దవాఖానల్లో ఖాళీల భర్తీ

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం వివిధ దవాఖానలు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుగానూ త్వరలోనే సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీకి తెలంగాణ వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (ఎంహెచ్ఎస్ ఆర్‌బీ), 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్, వివిధ దవాఖానల్లో 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్ఎస్ ఆర్‌బీ నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ఏపీ నుంచి తెలంగాణకు 144 మంది ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణ నుంచి ఏపీకి కేటాయించిన 144 మంది ఉద్యోగులు త్వరలోనే తెలంగాణకు రానున్నారని టీఎన్జీవో కేంద్రసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ వెల్లడించారు. సంబంధించిన ఫైల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే సంతకం చేశారని, ప్రస్తుతం ఈ ఫైల్ సీఎస్ శాంతికుమారి పరిశీలనలో ఉందని తెలిపారు. సీఎస్ సంతకం కాగానే ఈ ఫైల్ ఏపీకి వెళుతుందని, ఆ తర్వాత వారిని రిలీవ్ చేస్తారని పేర్కొన్నారు.

18న 'గెజిటెడ్, అకౌంటెంట్' సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్‌లోని వివిధ గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 18న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ శనివారం ప్రకటన చేశారు. ఉద్యోగాల షార్ట్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వెల్లడించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ సీనియర్ అకౌంటెంట్, జూనియర్ అకౌంటెంట్స్ ఆఫీసర్ పోస్టుల కోసం, ఎంఏయూడీలోని అకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 18న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.

'భాషాపండితులందరి విజయమిది'

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): భాషాపండితుల అప్‌గ్రేడేషన్ కేసును సుప్రీంకోర్టు డిస్మిస్‌చేయడంపై రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ(ఆర్‌యూపీపీటీ) హర్షం వ్యక్తంచేసింది. ఇది భాషాపండితులందరి విజయమని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్లా, గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ ఒక ప్రకటనలో అభివర్ణించారు. ఈ తీర్పుతో తాజా షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని, పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ హోదా లభిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు.

వెబ్‌సైట్‌లో ప్రిలిమ్స్ ఓఎంఆర్ స్కాన్డ్ కాపీలు

గ్రూప్-1 ప్రాథమిక కీ అభ్యంతరాలకు 17 వరకు గడువు

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఈ నెల 9న నిర్వహించిన గ్రూప్-1 ప్రాథమిక పరీక్షకు సంబంధించిన స్కాన్ చేసిన, డిజిటలైజ్డ్ ఓఎంఆర్ ఆన్సర్ షీట్లను వెబ్‌సైట్‌లోని అభ్యర్థుల లాగిన్‌లో అందుబాటులో ఉంచామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ నవీన్ నికోలస్ శనివారం ప్రకటించారు. ప్రాథమిక కీ, మాస్టర్ ప్రశ్నపత్రం ఇప్పటికే అభ్యర్థుల లాగిన్‌లో పెట్టామని తెలిపారు. అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 17 వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

వర్సిటీలకు ఇన్‌చార్జీ వీసీలే..

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 10 వర్సిటీల ఇన్‌చార్జీ వీసీల పదవీకాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. శనివారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు విడుదల చేశారు. 10 వర్సిటీలకు ప్రస్తుతం ఐఏఎస్ అధికారులు ఇన్‌చార్జి వీసీలుగా కొనసాగుతున్నారు. వీరికి బాధ్యతలు అప్పగించినప్పుడు ఈ నెల 15ను గడువుగా విధించారు. శనివారంతో ఆయా గడువు పూర్తికావడంతో తదుపరి ఉత్తర్వులొచ్చే వరకు ప్రస్తుతమున్న ఇన్‌చార్జి వీసీలే కొనసాగాలని ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు.

ఉపకారవేతనాలకు 387.51కోట్లు

హైదరాబాద్, జూన్15 (నమస్తే తెలంగాణ): బీసీ విద్యార్థుల ఉపకారవేతనాలకు ప్రభుత్వం రూ.387.51కోట్ల నిధులను మంజూరు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉపకారవేతనాలకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.516.68కోట్లను ప్రతిపాదించగా, ప్రస్తుతం రూ.387.51కోట్లను మంజూరు చేసింది. మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యానిధి పథకానికి రూ.23.60కోట్లు ప్రతిపాదించగా, రూ.15కోట్లను మంజూరు చేసింది.

'వ్యవసాయశాఖలో పదోన్నతులు చేపట్టాలి'

హైదరాబాద్, జూన్ 15(నమస్తే తెలంగాణ): వ్యవసాయ శాఖలో ఏండ్లుగా పదోన్నతులు లేకపోవడంతో అధికారులు మానసిక వేదనకు గురవుతున్నారని, వెంటనే పదోన్నతులు కల్పించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఇటీవల ఎన్నికైన కార్యవర్గం శనివారం సచివాలయంలో మంత్రిని కలిసి పదోన్నతులు కల్పించిన తర్వాతే బదిలీలు చేపట్టాలని కోరింది.

'పరిశోధక గడువును రెండేండ్లు పొడిగించాలి'

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 15: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని 2018 బ్యాచ్‌కు చెందిన పీహెచ్‌డీ విద్యార్థులకు రీసెర్చ్ ప్రోగ్రెస్ సెమినార్ నిర్వహించేందుకు గడువును రెండేండ్లు పొడిగించాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేశారు. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కరోనా కారణంగా రెండేండ్లు కోల్పోయామని, తెలంగాణలో ఎన్నికలు, పోటీపరీక్షలకు విద్యార్థి, నిరుద్యోగులు సిద్ధమవుతున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గడువును పొడిగించాలని కోరారు.

ప్రియుడి కోసం భర్తను కడతేర్చిన భార్య

ఉట్నూర్, జూన్ 15 : ఆదిలాబాద్ జిల్లాలో మూడు రోజుల క్రితం జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి హత్య కేసు మిస్టరీ వీడింది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భార్యే సుపారి ఇప్పించి భర్తను కడతేర్చినట్టు పోలీసుల విచారణలో వెలుగుచూసింది. నార్నూర్ మండలం నాగల్‌కొండకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జాదవ్ గజేందర్‌కు విజయలక్ష్మితో 2017లో వివాహమైంది. విజయలక్ష్మి నిజామాబాద్‌లో డిగ్రీ చదివేటప్పుడు రాథోడ్ మహేశ్‌తో ప్రేమలో పడింది. వీరి పెండ్లికి పెద్దలు ఒప్పుకోలేదు. ఆ తరువాత విజయలక్ష్మిని గజేందర్‌తో వివాహం జరిపించారు. అప్పటినుంచి వీరి ప్రేమ వ్యవహారం కాస్తా వివాహేతర సంబంధంగా మారింది. ఇది తెలిసిన గజేందర్ తన సొంత మండలమైన నార్నూర్ పరిసరాలకు బదిలీ చేసుకునే ఆలోచనలో ఉన్నాడు. ఇదే జరిగితే తన వ్యవహారం నడవదన్న కోపంతో ప్రియుడితోకలిసి హత్యకు ప్రణాళిక వేసింది. ఈ నెల 12న గజేందర్ జైనథ్ మండలం కెనాల్ మెడిగూడలోని జడ్పీహెచ్ఎస్‌లో విధులకు హాజరై తిరిగి వస్తుండగా.. సుపారీ గ్యాంగ్‌తో బైక్‌ను ఢీకొట్టించింది. అతడు కిందపడగానే పొలాల్లోకి లాక్కెళ్లి బండరాళ్లతో కొట్టి హత్యచేసినట్టు డీఎస్పీ తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపారు.

సుల్తానాబాద్ ఘటనపై బాలల హక్కుల కమిషన్ సీరియస్

హైదరాబాద్, జూన్ 15(నమస్తే తెలంగాణ): ఆరేండ్ల చిన్నారిపై లైగింక దాడికి పాల్పడి అనంతరం హత్యచేసిన ఘటనను తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(టీజీఎస్‌సీపీసీఆర్) తీవ్రంగా పరిగ ణించింది. శనివారం మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా స్వీకరించింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఓ కామాంధుడు చిన్నారిని అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ జే శ్రీనివాస్‌రావు కలెక్టర్‌ను ఆదేశించారు. ఇప్పటివరకు తీసుకున్న చర్యల(ఏటీఆర్)పై నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'9", B.Tech., MS, SWE (USA), 200 K P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:27 Yrs, 5'8", B.Tech., IIT, Sr. SWE, Hyd, 60 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★కమ్మ:28 Yrs, 5'11", B.Tech., Team Leader, Bangalore, 29 Lakhs PA, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:27 Yrs, 5'9", B.Tech., MBA, SWE, HYD, 30 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★పద్మశాలి: 28 Yrs, 5'11", B.Tech, SWE, Hyd, 13 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★విశ్వబ్రాహ్మిణ్:29 Yrs, 5'6" B.Tech, MBA, Govt. Emp. 49,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★హిందూ-మాల:28 Yrs, 5'8", B.Tech, Civil Engineer, Hyd, 60,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★మాదిగ:30 Yrs, 6 Ft, B.Tech., MBA, Asst. Manager, Govt. Emp. 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★CASTE NO BAR-రజక: 29 Yrs, 5'11", B.Tech, SWE, HYD, 24 Lakhs P/A, 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి-2nd MATCH:37 Yrs, 5'11" B.Tech, SWE, Hyd, 65 Lakhs P/A 10 Cr. ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను

★రెడ్డి:25 Yrs, 5'5", M.Tech, (IIT), SWE, 8 Lakhs P/A, Well Settled వధువుకు వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:26 Yrs, 5'5", MBBS, MD, Doctor, Hyd, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★కమ్మ:27 Yrs, 5'4", B.Tech, MS, USA, SWE, USA, 140K P/A, 20 Cr. ప్రాపర్టీ గల వధువుకు (India/ Abroad) వరుడు కావలెను. 9701960229

★కాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Bangalore, 9 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★పద్మశాలి:25 Yrs, 5'6", B.Tech, SWE, Hyd, 8 Lakhs P/A, (Only Daughter) వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★విశ్వబ్రాహ్మిణ్: 27 Yrs, 5'4", B.Tech, MS, USA, SWE, USA, 100K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★హిందూ-మాల: 27 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★మాదిగ: 26 Yrs, 5'3", MBA, HR, Hyd, 30,000/- PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★CASTE NO BAR: 30 Yrs, 5'6", B.Tech, MS, SWE, USA, 150K P/A, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. (Now in India). 7207930999

★రెడ్డి-2nd MATCH:31 Yrs, 5'5", B.Tech, MS, USA, Sr. Data Scientist, USA, 130K P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

వధువు కావలెను

★యాదవ-2nd: 52 Yrs, 5'4", (ఆంధ్ర) BA, సొంత బిజినెస్, Hydకి BC/OC, ఇంటర్ చదువుకున్న స్త్రీ తోడు కావలెను. ఆస్తి ప్రసక్తి లేదు. నో బ్రోకర్స్, Whatsaap/Call: డైరెక్ట్ 8978107566

★ఆర్యవైశ్య అమ్మాయి కావలెను: 1, 2 ఆర్య వైశ్య అబ్బాయి 35, MSc., MEd ప్రైవేట్ లెక్చరర్, 33 వేలు. ఆస్తి 80 లక్షలు, నల్లగొండ. M9, హౌజింగ్ బోర్డు, మునుగోడు రోడ్, 9121325068.

వరుడు కావలెను

★కుల పట్టింపు లేదు: 21 Y, 22 Y, 23 Y, 25 Y, 27 Y, 29 Y, 31 Y, 33 Y, 35 Y, 37 Y, 39 Y, 40 Y, 41 Y, 43 Y, 45 Y, 47 Y, 49 Y, 50 Y, 51 Y, 53 Y, 55 Y, 56 Y, 57 Y, 59 Y "మా సేవ" (Since 1998) PH/WA: 9291503949.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

సంధ్య 35 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.50,4.30,11.00PM
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 11.10,1.45,7.50,11.05
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.25,10.25
PVR కలేరియా- పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.45,1.45,7.50,11.05
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45
అర్జున్ 70 - కూకట్‌పల్లి
రాజధాని - బిల్‌సుభీనగర్
సంపూర్ణ - వనస్థలిపురం
SVC శివశక్తి - కాప్రా
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
SVC సంగీత - ఆర్.సి.పురం
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35,4.15,7.30,10.45
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 11.10,4.10,7.25,10.40
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40
INOX బి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.25,7.35,10.50
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 10.4012.50,7.25,10.30
INOX సత్యవెన్నెప్ మాల్ - కవాడీగూడ 10.35,1.10,7.45,10.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.05,1.20,7.25,10.40
SVC ఈశ్వర్ - అత్తాపూర్
జగదాంబ - ఫుట్‌కేసర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
రామకృష్ణ ఎ/సి - అబిడ్స్
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
AMB ఎఎంఆర్- మౌలాలి 10.30,1.45,4.45,8.00,11.00
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 10.00,4.00,7.15,10.00
MOVIETIME ప్లాటినమ్- గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55
Cinépoli లులు మాల్- కూకట్‌పల్లి 10.00,1.20,7.50PM
Cinépoli CCPL- మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45PM
Cinépoli డి.ఎస్.ఎల్-ఉప్పల్ 10.50,1.45,10.45PM
Cinépoli మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20
Cinépoli సుధ ఎ/సి - శాలిబండ 11.00,1.35,10.45PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.10,10.35PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 2.00,11.00PM
పీవీ స్క్వేర్ -ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50
టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30PM
విజయలక్ష్మి- ఎల్‌బినగర్ 11.00,1.50,7.30,10.30
పీవీఆర్నెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.40,7.30,10.30
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.50,4.40,10.30PM
రాధిక ఎ/సి - కాప్రా 10.50,7.35,10.30PM
శివగంగ - బిల్‌సుభీ